# సంగ్రహణాత్మక మదింపు - 1 - 2016 - 2017

## ప్రథమ భాష - తెలుగు - పేపర్ - II

### పార్టు - ఎ & బి

**తరగతి : 9)** **(మార్కులు: 40)** **(సమయం: 2.45 ని॥**

---

**మార్కులు: 30** **పార్టు-ఎ** **(సమయం : 2 గం॥**

విద్యార్థులకు సూచనలు:

1) పార్టు - 'ఎ' ప్రశ్నలకు సమాధానపత్రంలో జవాబులు రాయాలి.

2) పార్టు - 'బి' ప్రశ్నలకు ప్రశ్నాపత్రములోనే జవాబులు రాసి, సమాధాన పత్రానికి జతచేయాలి.

3) మొదటి 15 నిమిషాలు ప్రశ్నాపత్రం చదువుకోవడానికి వినియోగించాలి.

4) ప్రతి ప్రశ్నకు కోరిన విధంగా జవాబు రాయాలి. అంతర్గత ఎంపిక వ్యాసరూప ప్రశ్నలకు మాత్రమే అని గమనించాలి.

* * *

**I. అవగాహన-ప్రతిస్పందన:- (12 మార్కులు)**

**1. క్రింది వాక్యాలను, సంఘటనల ఆధారంగా వరుసక్రమంలో అమర్చి రాయండి.**

**1 x 4 = 4**

అ) 1893 సెప్టెంబర్ 11న విశ్వమత మహాసభల్లో పాల్గొన్నారు.

ఆ) 4-7-1902న స్వామి పరమపదించారు.

ఇ) 1884లో నరేంద్రుడు బి.ఏ. పట్టా కూడా పొందాడు.

ఈ) ఆరేళ్ళ వయస్సులో నరేంద్రుడు విద్యాభ్యాసం మొదలుపెట్టాడు.

**2. ఈ క్రింది పద్యాన్ని చదవండి. ఇచ్చిన ప్రశ్నలకు సమాధానం రాయండి. 1 x 4 = 4**

మనిషి చూడబోతె తనువు కనబడును
గుణము చూడు నీవు-కులముకాదు
మాటతీరు కాదు-మారాలి నడవడి
చిట్టి మనసులోని చిన్నిమాట!

[ Turn Over

ప్రశ్నలు:

అ) మనిషిలో మారాల్సింది ఏమిటి?

ఆ) కులం కంటే గొప్పది ఏది?

ఇ) మనిషిలో తనువు, కులము, మాటతీరు కాకుండా వేటికి ప్రాధాన్యతనివ్వాలి?

ఈ) పద్యం ఆధారంగా ఒక ప్రశ్నతయారుచేయండి.

**3. క్రింది పేరా చదవండి. క్రింది ప్రశ్నలకు జవాబులు రాయండి. 4 x ½ = 2**

పుష్కరం అంటే పన్నెండు సంవత్సరాలకాలం. పుష్కరుడు ఏ నదిలో ప్రవేశిస్తే ఆ నదికి పుష్కరం వచ్చినట్లే లెక్క. బృహస్పతి మేషరాశిలో ప్రవేశించినప్పుడు గంగానదితో మొదలయ్యే పుష్కరాలు, బృహస్పతి మీన రాశిలో ప్రవేశించినప్పుడు జరిగే ప్రాణహిత పుష్కరాలతో ముగుస్తాయి. 12 నదులకు ఒక్కొక్క సంవత్సరం చొప్పున పుష్కరాలు జరుగుతాయి. గత సంవత్సరం గోదావరి పుష్కరాలను మన రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించింది. ఈ సంవత్సరం కృష్ణా పుష్కరాలతో అమరావతి, విజయవాడ, శ్రీశైలం వంటి నగరాలు నవీన శోభను సంతరించుకున్నాయి.

ప్రశ్నలు:

అ) మొట్టమొదట పుష్కరాలు ఏ నదికి మొదలౌతాయి?

ఆ) గత సంవత్సరం గోదావరి పుష్కరాలను రాష్ట్ర ప్రభుత్వం ఎలా నిర్వహించింది?

ఇ) కృష్ణా పుష్కరాలను నవీన శోభను సంతరించుకున్న నగరాలు ఏవి?

ఈ) పై పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి.

**4. ఈ క్రింది వార్తను చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 4 x ½ = 2**

ప్రాచీన భాష హోదాకు తెలుగు తగినదేనని మద్రాసు హైకోర్టు సంచలన తీర్పునిచ్చింది. మద్రాస్‌కు చెందిన ఒక లాయరు వేసిన కేసును కొట్టివేస్తూ తీర్పును వెలువరించింది. గత నాలుగు సంవత్సరాలుగా తీర్పుకోసం ఎదురుచూస్తున్న తెలుగువారికి ఆ తీర్పు మండువేసవిలో పన్నీటి జల్లులా అనిపించింది. దీనివలన కేంద్రప్రభుత్వం ఒక పరిశోధనాలయాన్ని, సంస్థలను నిర్మించి భాషాభివృద్ధికి ధనాన్ని వెచ్చించాల్సి ఉంది.

[ Contd ... 3rd

ప్రశ్నలు:

అ) తెలుగు వారికి మండు వేసవిలో పన్నీటి జల్లులా అనిపించిందేది?

ఆ) కోర్టు తీర్పుకు లోబడి కేంద్రప్రభుత్వం ఏం చెయ్యాలి?

ఇ) పై పేరా దేని గురించి చెబుతుంది?

ఈ) పై పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి.

**II. స్వీయరచన:- (18 మార్కులు)**

**అ) క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు రాయండి.** **2 x 2 = 4**

5. నరేంద్రుని మీద అతని తల్లి ప్రభావం ఎటువంటిది ?
6. సావిత్రీబాయి కాలంలో స్త్రీలు చదువుకునేవారా? ఆనాటి పరిస్థితులు ఎలా ఉండేవి?

**ఆ) క్రింది ఉపవాచక ప్రశ్నల్లో ఒకదానికి సమాధానం రాయండి.** **1 x 4 = 4**

7. జ్యోతీరావ్‌పూలేని చంపడానికి వచ్చిన వాళ్ళు పరివర్తన చెందిన సంఘటనను తెల్పండి.

**(లేదా)**

వివేకానందుడు జాతికిచ్చిన సందేశం ఏమిటి ?

**ఇ) క్రింది ప్రశ్నలకు ఒక్కొక్కదానికి సమాధానం రాయండి.** **2 x 5 = 10**

8. పగ, ప్రతీకారం మంచిదికాదనీ, శాంతియుత జీవనం గొప్పదని తెలియజేస్తూ మీ మిత్రునికి లేఖ రాయండి

**(లేదా)**

ప్రైవేటు పాఠశాలలో చదువు పేదవారికి భారమని వివరిస్తూ, వ్యాసం రాయండి.

9. ధనమున్నవారు తమ ధనాన్ని అనాధ శరణాలయాలకు, వృద్ధాశ్రమాలకు, పేదవారికి విరాళాలు ప్రకటించమని దాతలకు ఒక కరపత్రం ద్వారా విజ్ఞప్తి చేయండి.

**(లేదా)**

జంఘాలశాస్త్రి సభలో మాట్లాడిన మాటలు ఏకపాత్రాభినయంగా రాయండి.

* * * * *

# 21 (A)

## సంగ్రహణాత్మక మదింపు - 1 - 2016 - 2017

## ప్రథమ భాష - తెలుగు - పేపర్ - II

### పార్టు - బి

**తరగతి : 9)** **(మార్కులు: 10)** **(సమయం 30 ని॥**

| విద్యా ప్రమాణాలు | అవగాహన-ప్రతిస్పందన | వ్యక్తీకరణ-సృజనాత్మకత | భాషాంశాలు | మొత్తం | గ్రేడు |
|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | 1 నుండి 4 = 4 | 5 నుండి 9 = 5 | 20 | | |
| కేటాయించిన మార్కులు | 12 | 18 | 10 | 40 | |
| పొందిన మార్కులు | | | | | |

విద్యార్థి పేరు:........................................ సెక్షన్:.................... రోల్ నం.:......................

విద్యార్థులకు సూచనలు:

1) ఇచ్చిన ప్రశ్నలకు తగిన జవాబులను బ్రాకెట్లలో గుర్తించండి.

2) పార్టు-'బి' కి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్నాపత్రంలోనే రాసి, పార్టు-ఎ సమాధాన పత్రానికి జతచేసి ఇవ్వవలెను.

* * *

**III. భాషాంశాలు:- (10 మార్కులు)** **20 x ½ = 10**

ఈ క్రింది ప్రశ్నలలో సరైన సమాధానాన్ని ఎన్నుకొని బ్రాకెట్లలో రాయండి.

1. ఆంధ్రమున మాటలాడలేకపోవుట యేమి ?
   వాడుక భాషలోకి మార్చి వ్రాయండి. ( )
   అ) ఆంధ్రమున మాటలాడలేకపోవుట యేమిటి ?
   ఆ) ఆంధ్రంలో మాట్లాడలేకపోవడం ఏంటి ?
   ఇ) ఆంధ్రమునందు మాటలాడలేకపోవుట ఏమిటి ?
   ఈ) ఆంధ్రాన మాటలాడ లేకపోవుట ఏమిటి?

2. సమయమది! మిత్రకార్యంబు చక్కజేయ
   వాడుక భాషలోకి మార్చి వ్రాయండి ( )
   అ) సమయం ఇది! మిత్రకార్యం చక్కపెట్టడానికి
   ఆ) సమయం యిది! మిత్రకార్యము చక్కగా చేయడానికి
   ఇ) సమయం ఇది! మిత్రకార్యంబు చక్కచేసేయ
   ఈ) సమయమిది! మిత్రకార్యం జక్కసేయ !

[ Turn Over

3. *'ఆ రాత్రి నేను భోజనం మానేసాను'*
**(ఈ కర్తరీ వాక్యానికి కర్మణి వాక్యాన్ని గుర్తించండి)** ( )
అ) ఆ రాత్రి నన్ను భోజనం మానేసింది
ఆ) ఆ రాత్రి నేను భోజనాన్ని మానివేయబడ్డాను
ఇ) భోజనం నాచేత ఆ రాత్రి మానింది
ఈ) ఆ రాత్రి నా చేత భోజనం మానివేయబడింది

4. ఎన్నో మంచి విషయాలు వివేకానందచేత చెప్పబడ్డాయి ( )
**(ఈ కర్మణి వాక్యానికి తగిన కర్తరీ వాక్యాన్ని గుర్తించండి)**
అ) ఎన్నో మంచి విషయాలు వివేకానంద గురించి చెప్పారు
ఆ) వివేకానంద ఎన్నో మంచి విషయాలు చెప్పారు
ఇ) ఎన్నో మంచి విషయాలు వివేకానందచేత చెప్పించారు
ఈ) వివేకానంద ఎన్నో మంచి విషయాలు చెప్తారు

5. "నాకు కోపం ఎక్కువ. నన్ను విసిగించకు" అని గోపి రాముతో అన్నాడు ( )
**(ఈ ప్రత్యక్ష కథనానికి పరోక్ష కథనాన్ని గుర్తించండి)**
అ) నాకు కోపం ఎక్కువనీ, నన్ను విసిగించొద్దనీ గోపీ రాముతో అన్నాడు
ఆ) తన కోపం కన్నా విసుగెక్కువనీ గోపీతో రాము అన్నాడు
ఇ) తనకు కోపం ఎక్కువనీ, తనను విసిగించవద్దనీ గోపి రాముతో అన్నాడు
ఈ) తనకు కోపం ఎక్కువ. నన్ను విసిగించవద్దు అని గోపితో రాము అన్నాడు

6. అప్పటి నుండి తన చదువు మొదలైందని కలామ్ అన్నాడు ( )
**(ఈ పరోక్ష కథనానికి ప్రత్యక్ష కథనాన్ని గుర్తించండి)**
అ) "అప్పటి నుండి నా చదువు మొదలైంది". అని కలామ్ అన్నాడు
ఆ) 'అప్పటి నుండే వాని చదువు మొదలైంది' అని కలామ్ అన్నాడు
ఇ) 'అప్పటి నుండి తన చదువు మొదలైంది' అని కలామ్ అన్నాడు
ఈ) 'అప్పటి నుండి కూడా నా చదువు మొదలైంది' అని కలామ్ అన్నాడు

7. 'మానవులందరూ పుట్టుకతో సమానులు' వాక్యానికి వ్యతిరేకార్థం వచ్చే వాక్యాన్ని గుర్తించండి ( )
అ) మానవులందరూ పుట్టగానే అసమానులు
ఆ) మానవులందరూ పుట్టుకతో సమానులుకాదు
ఇ) మానవులందరూ పుట్టడమే అసమానులు
ఈ) మానవులందరూ పుట్టినా అసమానులే

[ Contd ... 3rd

8. *'బట్టీయం వలన ఫలితం లేదు'* వాక్యానికి వ్యతిరేకార్థక వాక్యాన్ని గుర్తించండి ( )

అ) బట్టీయం వలన ఫలితం వుండదు.

ఆ) బట్టీయం వలన కూడా ఫలితం వుంది

ఇ) బట్టీయం వలన ఫలితం వుంది

ఈ) బట్టీయం వలన ఫలితం వుంది

9. *'నన్ను మీరు గుర్తించండి. నన్ను మరెప్పుడైనా పిలవండి'* ( )

(రెండు వాక్యాలను కలిపి సంక్లిష్ట వాక్యాన్ని గుర్తించండి)

అ) నన్ను మీరు గుర్తిస్తూ, మరెప్పుడైనా పిల్చుదురుగాని

ఆ) నన్ను మీరు గుర్తించి, మరెప్పుడైనా పిలవండి.

ఇ) నన్ను మీరు గుర్తించినా, మరిప్పుడైనా పిల్చినా.

ఈ) నన్ను మీరు గుర్తిస్తే, మరెప్పుడైనా పిల్చుదురు గాని

10. *'ఆయన ఆంధ్రుడు'* ఇది ఏ రకమైన వాక్యం ? ( )

అ) ప్రశ్నార్థక వాక్యం ఆ) సంయుక్త వాక్యం

ఇ) సంశ్లిష్ట వాక్యం ఈ) సామాన్య వాక్యం

11. *'నిజాయితీగా బతకాలనుకోవడం నేరమెలా అవుతుంది'* ?

ఇది ఏ రకమైన వాక్యం ? ( )

అ) ప్రశ్నార్థకం ఆ) ఆశ్చర్యార్థకం

ఇ) ఆశీరార్థకం ఈ) అనుమత్యర్థకం

12. *'అమ్మ మనసు నొప్పించకు'* ఇది ఏ రకమైన వాక్యం ? ( )

అ) సామర్థ్యార్థకం ఆ) నిషేదార్థకం

ఇ) క్వార్థకం ఈ) శత్రర్థకం

13. *'నేను బడికి వెళ్ళి తిరిగివచ్చాను'* ( )

(గీత గీసిన పదం ఏ రకం వాక్యానికి చెందినది)

అ) క్వార్థకం ఆ) శత్రర్థకం

ఇ) చేదర్థకం ఈ) అశీరర్థకం

14. పని పూర్తిగా కానట్లు చెప్పే క్రియని ఏమంటారు ? ( )

అ) సమాపక క్రియ ఆ) క్రియా విశేషణం

ఇ) అసమాపక క్రియ ఈ) క్రియాజన్య విశేషణం

ఈ క్రింది జాతీయాలను వివరించండి.

15. చిలక పలుకులు

16. అరణ్యరోదనం

17. బూడిదలో పోసిన నెయ్యి

క్రింది పదాలను సొంత వాక్యాలలో వ్రాయండి.

18. శుభంబైన :

19. గౌరవప్రదం :

20. ప్రభావితంచేయు :